# జీవశాస్త్ర బోధన ఉద్దేశ్యాలు - విలువలు

1. సృష్టిలోని సమన్వయాన్ని, సౌందర్యాన్ని అర్థం చేసుకోవడానికి అంతిమ ఉద్దేశ్యంగా ఉన్న శాస్త్రం?

జ. విజ్ఞానశాస్త్రం

2. ఉద్దేశాలకు మూలం?

జ. జీవశాస్త్ర స్వభావంలో ఇమిడి ఉన్న విలువల

3. మనం చేసే ప్రతి కృత్యానికి దిశా నిర్దేశం చేస్తూ గమ్యాన్ని చేరుకోవడానికి ఉపకరించేది?

జ. ఉద్దేశం

4. మన జయాపజయాన్ని మాపనం చేసే సాధన ఉద్దేశం అన్నది?

జ. జాన్ డూయి

5. కళ్ళ ముందు కన్పిస్తూ మనం చేసే ప్రతి కృత్యానికి దిశా నిర్దేశం చేస్తూ గమ్యాన్ని చేరుకోవడానికి ఉపకరిస్తూ మన జయాపజయాన్ని మాపనం చేసే సాధనమే ఉద్దేశం' అన్నది?

జ. జాన్ డూయి

6. జీవశాస్త్ర బోధన ప్రధాన ఉద్దేశం?

జ. వ్యక్తిలో కొన్ని సమర్థతలు, నైపుణ్యాలు, విలువలు పెంపొదింపచేయడం.

7. జీవశాస్త్రంలో ఉన్న విలువలను మూర్త స్థితిలో చూస్తే వాటిని వేటిగా పేర్కొనవచ్చు?

జ. ఉద్దేశాలు లేదా గమ్యాలు

8. వెంటనే చేరగలిగే చిన్న గమ్యం అని దేనినంటారు?

జ. లక్ష్యం

9. ఓ దృగ్విషయం యోగ్యతను తెలియచేసేది?

జ. విలువ

10. ఓ వస్తువు సన్నివేశం, భావం, కృత్యం యోగ్యత, మంచి అనే దృఢమైన నమ్మకాన్నేమంటారు?

జ. విలువ

11. దేని వల్ల జీవశాస్త్ర ఫలితాలు రూపుదిద్దుకుంటాయి?

జ. శాస్త్ర పరిశోధన

12. జీవశాస్త్ర విలువలను చాలా వరకు వేటి ద్వారా అర్థం చేసుకోవచ్చు?

జ. శాస్త్ర స్వభావం

13. జీవశాస్త్రవిలువలు విద్యార్థిలో ఎపుడు ప్రవేశిస్తాయో ఖచ్చితంగా చెప్పలేం కాబట్టి వాటినేమంటారు?

జ. అమూర్త గమ్యాలు

14. జీవశాస్త్రంలో ఇమిడి ఉన్న క్రమశిక్షణ మేధస్సుకు పదునుపెట్టి, విమర్శనాత్మక సునిశిత పరిశీలనకు, హేతుబద్ధతకు దారి తీసి పెంపొందే విలువ?

జ. బౌద్ధిక విలువ

15. ఒత్తిడులకు లోను కాకుండా నిష్పాక్షికంగా ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెంపొందించే విలువ?

జ. బౌద్ధిక విలువ

16. గాలి, నీరు, సూర్యుడి నుంచి కాంతి, ఉష్ణోగ్రత మూలంగా ఉద్భవించే సహజ వనరులను వినియోగించుకోవడంలో పెంపొందే విలువ?

జ. ఉపయోగాత్మక విలువ

17. జీవశాస్త్ర విద్యార్థి, వైద్య, వ్యవసాయ రంగంలో తన ఉన్నతికి తగిన ప్రణాళిక రూపొందించుకోవడం వల్ల విద్యార్థిలో పెంపొందే విలువ?

జ. వృత్తిపరమైన విలువ

18. విద్యార్థులు భవిష్యత్తులో తాము ఏ వృత్తిని చేపట్టాలో నిర్ణయించే విలువ?

జ. వృత్తిపరమైన విలువ

19. సత్యాన్వేషణలో నిజాయితీగా, నిర్భయంగా, నిస్వార్థంగా, నిష్పాక్షికంగా, సంఘటితంగా, ఓర్పుగా ఉండడం వల్ల అభివృద్ధి చెందేవిలువలు?

జ. నైతిక విలువలు

20. జీవశాస్త్ర అభ్యసనలో సాధారణీకాలు రూపొందించే ముందు ప్రయోగాలు, పరిశీలనలు నిజాయితీతో జరపడం వల్ల విద్యార్థిలో పెంపొందే విలువ?

జ. నైతిక విలువ

21. జీవశాస్త్ర అన్వేషణ ఫలితంగా ప్రతి విషయంలో క్రమం, సౌష్టవం, సౌందర్యం మృదుత్వాన్ని, రమణీయతను గమనించడం వల్ల పెంపొందే విలువ?

జ. సౌందర్య విలువ

22. ఈ ప్రకృతిలో ఉన్న సమతాస్థితిని, సమన్వయాన్ని, క్రమాన్ని చూసి శాస్త్రజ్ఞులు ఆశ్చర్యం పొందుతారు అనేది ఎవరి ఉద్దేశ్యం?

జ. ఐన్‌స్టీన్

23. ప్రకృతిలో సమన్వయంగా జీవించడం, సమతుల్యత దెబ్బతినకుండా ప్రకృతి వనరులను ఉపయోగించుకొనే సమర్థవంతమైన జీవనం సాగించడం తెలియచేసే విలువ?

జ. సాంస్కృతిక విలువ

24. ఆహారోత్పత్తులు నిల్వ చేసే విధానాలు, వివిధ కాలాల్లో వచ్చే పండుగలు, మొక్కల ఉత్పత్తులు వైద్యంలో ఉపయోగించడం, ఆచార వ్యవహారాలు అనే అంశాలు శాస్త్రీయపరంగా ఏ విలువను పెంపొందిస్తాయి?

జ. సాంస్కృతిక విలువ

25. ప్రయోగ ఫలితాల ఆధారంగా సిద్ధాంతాలను, సూత్రాలను, సామాన్య కారణాలను రూపొందించడం వల్ల పెంపొందే విలువ?

జ. క్రమశిక్షణ విలువ

26. ఫలితంగా సమస్యకు సంబంధించిన విషయాలను ఓర్పుతో నిశితంగా పరిశీలించడం వల్ల పెంపొందే విలువ?

జ. క్రమశిక్షణ విలువ

27. విద్యార్థుల్లో ప్రయోగాల ఆధారంగా సిద్ధాంతాలను రూపొందించే సామర్థ్యం పెంపొందించే విలువ?

జ. సృజనాత్మక విలువ

28. కావలసిన పరికరాలను సమకూర్చుకొని ప్రయోగాలను సమర్థవంతంగా నిర్వహించడం, అవసరమైన ప్రత్యామ్నాయ పరికరాలను తయారుచేసుకోవడం ద్వారా పెంపొందే విలువ?

జ. సృజనాత్మక విలువ

29. సత్యాన్వేషణలో శాస్త్రజ్ఞులు ఉపయోగించే పద్ధతి?

జ. శాస్త్రీయ పద్ధతి

30. ఓ ఉద్దేశంతో క్రమంగా సాగే విధానాన్ని ఏమంటారు?

జ. శాస్త్రీయ పద్ధతి

31. జీవశాస్త్ర పఠనంలో విద్యార్థులు సమస్యలను పరిష్కరించేందుకు ఖచ్చితమైన మార్గాన్ని ఎన్నుకోవడం ద్వారా విద్యార్థుల్లో పెంపొందేది?

జ. శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ

32. సత్యాన్వేషణలో, ప్రయోగాల పరిశీలనలో విద్యార్థి విశాల, విమర్శనాత్మక భావాలను పెంపొందించుకోవడం వల్ల పెరిగేది?

జ. శాస్త్రీయ వైఖరి

33. వార్తా పత్రికలు – సైన్స్ పత్రికలు ఆధునిక వైజ్ఞానం గురించి తెలియచేయడం ద్వారా విద్యార్థిలో దేనిని పెంపొందించవచ్చు?

జ. శాస్త్రీయ వైఖరి

34. వివిధ రకాల ఉపయుక్త పనుల్లో విద్యార్థులకు ఆసక్తిని కలిగించడం ద్వారా దేనిని సద్వినియోగపడేలా చేయవచ్చు?

జ. విరామ సమయం

35. ప్రశ్నించడం, తార్కికంగా ఆలోచించడం, నిర్మాణాలు, పరిణామాలను పరిగణనలోని తీసుకోవడం, విజ్ఞాన శాస్త్ర విలువలని ఏ కమిషన్ రిపోర్ట్ పేర్కొన్నది?

జ. అమెరికా ఎడ్యుకేషన్ పాలసీ కమిషన్

36. పాఠ్య ప్రణాళికలోని వివిధ సబ్జెక్టుల మధ్య పరస్పర సంబంధాన్ని ఏమంటారు?

జ. సహ సంబంధం

37. కన్ను నిర్మాణం, పని చేసే విధానం వివరించడంలో జీవ శాస్త్రం ఏ శాస్త్రంతో సంబంధం కలిగి ఉంది?

జ. భౌతికశాస్త్రం

38. చెవి, మైక్రోఫోన్ పని చేసే విధానాన్ని పోల్చి చెప్పడం ఏ రెండు శాస్త్రాల సంబంధం?

జ. జీవశాస్త్రం, భౌతికశాస్త్రం

39. ఎక్స్‌రే వల్ల జీవసంబంధ విషయాలను అధ్యయనం చేయడానికి ఏ శాస్త్రం అవసరం?

జ. భౌతికశాస్త్రం

40. జీర్ణక్రియ – ఎంజైమ్‌లు అనే పాఠం చెప్పడానికి జీవశాస్త్రానికి ఏ శాస్త్రం సంబంధం అవసరం?

జ. రసాయన శాస్త్రం

41. శ్వాసక్రియ, హార్మోన్‌లు అంశాలు చెప్పే సమయంలో ఏ శాస్త్రజ్ఞానం అవసరం?

జ. రసాయన శాస్త్రం

42. మొక్కల పెరుగుదలకు అవసరమయ్యే లవణాల అవగాహన కోసం ఏ శాస్త్ర పరిజ్ఞానం అవసరం?

జ. రసాయన శాస్త్రం

43. పులియడం – పెరుగు తయారు కావడంలో ఏ రెండు శాస్త్రాల మధ్య సంబంధం?

జ. జీవశాస్త్రం, రసాయన శాస్త్రం

44. జన్యుశాస్త్ర నియమాలు వివరించడానికి జీవశాస్త్రానికి ఏ జ్ఞానం అవసరం?

జ. గణితశాస్త్రం

45. జీవుల ఎత్తు, పెరుగుదల, బరువు వివరించడానికి జీవశాస్త్రానికి ఏ జ్ఞానం అవసరం?

జ. గణితశాస్త్రం

46. జీవశాస్త్ర అభివృద్ధి – జీవం పుట్టుక అంశాలు వివరించడానికి ఏ శాస్త్రం అవసరం?

జ. చరిత్ర

47. వ్యవసాయ రంగంలో వచ్చిన హరిత, శ్వేత, నీలి విప్లవాల పరిణామం తెలుసుకోవడానికి ఏ పరిజ్ఞానం అవసరం?

జ. చరిత్ర

48. వాతావరణం, వర్షపాతం, నేలల రకాలు, మొక్కల ఉనికి వంటి అంశాలు తెలియచేయడానికి ఏ శాస్త్రాల జ్ఞానం అవసరం?

జ. జీవశాస్త్రం – భౌగోళికశాస్త్రం

49. జీవశాస్త్ర విషయాలను వ్యక్తీకరించడానికి, వివరించడానికి, సమాచారాన్ని అందించడానికి, రాయడానికి, ఏ శాస్త్ర పరిజ్ఞానం అవసరం?

జ. భాష

50. జీవశాస్త్ర అధ్యయనం మంచి, చెడుల విచక్షణను పెంపొందించడం వల్ల పెరిగే విలువ?

జ. సాంస్కృతిక విలువ

51. జీవశాస్త్రాలకు ఇతర సబ్జెక్టులతో సంబంధం ఉందన్నది?

జ. ఐన్‌స్టీన్

SAKSHI